విశాలాంధ్ర

కథానిక

ఎందుకీ శిక్ష

ఏ సు

ఆది పున్నమ వెన్నల రేయి ఆ యినుప ఊ స ల్లో కి చంద్రుడు దూసుకు చూస్తున్నాడు. చువ్వలకు ఆనుకున్న శిరం భావనా తపస్సులో మునిగిపోయింది. నిమీలిత లోచనాలు నిరాశగా వెన్నెలనాహ్వానిస్తూన్నట్టుగా చూస్తున్నాయి. ఆరిపోయిన కన్నీళ్ళు ఎండమావుల్లాంటి ఆశలు ఇగిరిపోయినట్టుగా ఉన్నది. నిశ్శబ్ద నిశూడాన్ని చీల్చుతూ "టాక్ ... టాక్" మని భూమి దద్దరిల్లుతూంది. కాని గింగురు పెడుతున్న ఆ బుర్రలో ఆలోచనలకు వంతగా మిగిలింది; "టాక్ ... టాక్" కాస్సేపుటికి ఆ శబ్దం కృతిమించింది. "టాక్...టాక్" టక్ మని ఆగిపోయింది. నిమీలిత లోచనాలు రెండూ విచ్చేయి. బొందల్లాంటి రెండు బూట్లుకాళ్ళ మధ్య విషాదంగా తల వణుకుతూంది. వెన్నెలనడ్డి ఊసల్లోంచి నల్లటి ఛాయ అనంతంగా గదిలోకి వ్యాపించింది. ఒల్లో పిల్లాడు కెవ్వుమని కొమ్ము విడిచేడు.

"ఈ ఎదవ గవురుమెంటు ఇలాగ నేసింది. మన కరమం" అ న్నా డు ముఖం వాల్చి పోలీసు వెంకటేసు. ఊసల్లోంచి ఆ వాడిపోయిన ముఖం క్షణంగా వైకి చూచింది. పిల్లాడు ఏడుస్తూ గుక్క పెడుతూన్నాడు. పసికూనవైపుకు దృష్టిపోనేలేదు. "సాయంతరం భోజనాలకు లేసినప్పుడు ఆ డ్రా డ్డరు కిచ్చేయు మన్నాను క దా" అన్నాడు రెట్టిస్తూ వెంకటేసు.

"సంసారం కూలిపోయింది. వెంకటేశుగారు" అని గోల మొదలెట్టింది సోమమ్మ. టోపీ కొంచెం మొఖంమీద కురిచి వెక్కి వెక్కి తుపాకి గోడకు ఆన్చి "అయ్యో" అని ఆలోచించడం మొదలు పెట్టేడు. వెంకటేసు ఆలాగే నాలా సేపు కడిచిపోయింది : శృంగారం. కడిమారం రెండుకొట్టింది. తుపాకి తీసుకున్నాడు. వరండాదగ్గరకు నడిచి "టంగ్ టంగ్" అని రెండు కొట్టేడు "వెంకటేశుగారు ఎప్పుడే రెండయిందా" అంటూ సోమమ్మ మళ్ళీ ఏడ్వటం మొదలెట్టింది. వెంకటేసు మళ్ళీ ఆ వైపుకు వెళ్ళలేక పోయేడు.

ఆమె జీవితంలోని ఎత్తు పల్లాలు అల్లా జ్ఞాపకానికి తడుతూంటే దుఃఖం పెల్లుబుకుతూంది అవమానం గుండెపగులగొడుతూంది. "ఎదవ బతుకు ఎందుకు బతకి" అంటూ తలబాదుకుంటూంది. ఊసలు పట్టుకొని వెంకటేసు దగ్గరకు వచ్చి "ఏం జేత్తాం ఏడకన్నా"అంటూ ఓదార్చేడు. మళ్ళీ సోమమ్మ ముఖం నిస్పృహలో నిద్రపోయింది. అక్కడెవ్వరో సోమమ్మ జీవితం పూర్తిగా తెలియకపోయినా ఆవిడంటే వాళ్ళు అంత గౌరవం ఎందుకిస్తున్నారో ఆ వారం రోజుల్లంచి ఆ మె కేమీ అర్థమవడం లేదు. ఆమెను స్టేషనుకు తీసుకు రాకపూర్వం తన మానమంతా పోయినట్టుగా ఏడ్చింది. పోలీసోళ్ళంటే ఇంకేముంది. యమకింకరులు వాళ్ళా అన్నట్టు భయంతో కంపించింది. ఇంత దయగా వాళ్ళందుకుచూస్తున్నారు. అనిసందేహమయింది. మోసమేమో అన్నట్టు వారం రోజులు గడిపినా రోజుకు రోజు వాళ్ళు అదగడి చూపించేరు.

జయిలు గదిలోంచి బయటికి రావడానికి భీతి పడుతూంది. పిడికెడన్న మనుషా నోట పెట్టడ లేదు. ఒడిలో పిల్లాణ్ణి వేసుకొని ఏకధారగా ఏడుస్తూనే ఉంటుంది. పోలీసు గార్డులో ఉన్న ప్రతి జవాను ఓదారుస్తూనే ఉన్నాడు.

"నా పసిపాపడేం కరమం జేసుకున్నాడు బాబూ ఈ పాపానికి" అని ఒకసారి గోలపెట్టేప్పటికి గార్డులో వాళ్ళందరూ గుండెలతుక్కుపోయేరు. ఆమెకేమి సమాధానం చెప్పగలరు. ఈ రాత్రితో ఆమెకు లాకప్పు పూర్తి అవునట్టు మరునటి రోజునుంచి శిక్ష అనుభవించడానికి సంగ్రిలా జయిలుకు వెళ్ళాలని ఆ కాయంత్రం మేజర్రీలు తేల్చి చెప్పాడు. కఠోరంగా!

తానిప్పుడు మునుపటి సోమమ్మ కాదు. సోమమ్మకున్న గౌరవం ఎప్పుడూ మాయదనుకుంది. పేరు మోసిన చెట్టిబలిజ కుటుంబం. సోమమ్మ అయ్యా పేరు చెబితే ఎంతో గౌరవం. గంగిశెట్టి ఓ చిన్న రైతైనా, తనకు పెద్ద పెద్ద రైతులంతా తలొగ్గవలసిందే. ఊళ్ళో ఏవిషయానికైనా తన సలహా అవసరముండేది. తాత ముత్తాతలనాటి కీర్తి నిలబెట్టేడు. అజాత శత్రువంతటి వాడు, బాయన్న శాస్త్రిగారన్నట్టు, ఊళ్ళో జాతి వాళ్ళందర్నీ ఒక్క తాటి మీదికి తీసుకు రాగలిగేడు. ఊళ్ళో జాతి వైరమన్నమాటేలేదు. అల్లాంటి వాడి కడుపున పుట్టింది. చిన్న పుటినుంచీ పౌరుషంగా బ్రతికింది. సోమమ్మ చిన్న తనంలోనే మరుచికం తన తల్లిని పొట్ట పెట్టుకుంది. గంగిశెట్టి సోమమ్మను తల్లిగానే సాకుతూ వచ్చేడు. పదికళ్ళతో చూచేవాడు.

పెద్దదైన సోమమ్మకు చూచి గంగిశెట్టి ఎంతో సంతోషించేడు. పెద్దింటి కోడల్ని చేసి కూతురు గొప్ప చూచి మురవాలని ఆశపడ్డాడు. అలా జరగడానికి వీల్లేకపోయింది. తోటి వారి సలహా తోసెయ్యలేక పోయేడు. వీరన్నకు పెళ్ళిచేసి ఇల్లరికం పెట్టడం తప్పలేదు. తనకూతుర్ని ఎప్పుడూ తన దగ్గరే ఉంచుకొని చూచుకోవచ్చని ఒక విధంగా సంతుష్టి పడ్డాడు. తరువాత నాలుగు సంవత్సరాలూ గంగిశెట్టి పచ్చటి ఇల్లు బూడిదదేశాయి. చివరకు గంగిశెట్టి ప్రాణం కూడా పోయింది. సోమమ్మ ఆఇంటికి యజమానురాలయింది. వీరన్నకు బుద్ధిలో లోపం లేకపోయినా, మామగారి కున్నంత హుందా ఆ గ్రామంలో లేదు. కార్యదక్షతలేదు. బొత్తిగా అమాయకుడు. గంగిశెట్టి తరువాతి ఆ ఇంటికి ఊళ్ళో సోమమ్మవల్లే గౌరవం ఇంకా మాయలేదు.

ఇంటి దక్షత అంతా సోమమ్మదే. వీరన్న పొలంలో కష్టబడడం తప్ప మరొకటి తెలియదు. చేతులో కాసు లేకపోయినా గౌరవాన్ని ఆకట్టుకొని ప్రశస్తగా బ్రతికాలని ఎప్పుడూ భ్రమపడేది. ఒకవేపు తన భర్త అమాయకత్వానికి నిరిమలేది.

రెండు సంవత్సరాల్లో దరిద్రం ఇంట్లో విశ్వరూపం దాల్చింది. తన ఇద్దరి పిల్లలతో వీరన్న తల్లితో భరించగాని పెద్ద కుటుంబమయింది. పరిస్థితులన్నీ పిచ్చిదాన్ని చేసేయి. భర్తను చూచి ఒకవేపు జాలిపడే. మరొకవైపు అసహ్యించుకొనేది. తన దీనస్థితికి తానేకుమిలే; మరుక్షణంలో ఆర్థిక స్థితి బాగుపడితేనే గాని లాభంలేదని ఎంతో ఊహించేది. భర్తతో ఎంతో ఆలోచించింది. తన చిన్న బుర్రకు ఎన్నో ఆలోచనలు తట్టేయి. ఒక్కటీ సంతోషం కలిగించేటంతగాలేవు చివరికి.

ప్రొద్దుకూకే వేళ సోమమ్మ నులక మంచం వాల్చికూర్చుని బోడిగోడ చూస్తూ ఏదో ఆలోచిస్తూంది. వీరన్న పొలంనుండి అప్పుడే వచ్చేడు. "నాకో యాపారం కెయ్యాలని బుద్ధిపుట్టింది" అంటూ ప్రక్కన చతికిలబడ్డాడు. అప్పటి వరకు ముఖాన్ని ముడిచేస్తూన్న ఆ లోచనల్లో మెరుపు మెరిసినట్టయింది. "ఏమిటిటీ?" అన్నట్టు వీరన్నవైపు చూచింది, సోమమ్మ. "మనళ్ళంతా పొలంలోని తాళ్ళు గిస్తున్నారు. నేనూ అదే సేద్దామని"... అంటూంటే సోమమ్మ ఒక్కసారి దులుపుకొని లేచింది. ప్రాహిబిమను వాళ్ళతో ప్రమాదమున్నదని ఆ మెకు బాగా తెలిసిన విషయమే. అందులో పోలీసోళ్ళకు చిక్కడమంటే ఎంత అవమానం, బుర్రపోయినట్టే, వీరన్న మళ్ళీ ప్రారంభించేడు," అందరూ బంట్రోతులకు మామూళ్ళిస్తూన్నట్టే నేను ఇత్తాను పరవాలేదు" మునుపు స్వతంత్రంగా ఉండేపరిస్థితి కాని అది ఇప్పుడు చట్టబద్ధం. ఆపరిస్థితులలో మెలిగినవాళ్ళందరూ ఇకనూ చట్టపరిధులు. బాళ్ళ చిక్కులువిరిచి మూల కూచోబెట్టింది చట్టం. మరేఆధారం లేనివాళ్ళు తెగించి కొంత వ్యాపారానికి తగిలి ప్రాహిబిమన్ వాళ్ళ వేటకు గురౌతూ దొంగల్లాగా శిక్ష అనుభవిస్తున్నారు. ఈరోజు వృత్తిచేసుకున్నవాడు దొంగతనం జేసిన వాళ్లూ ఒక్కటే. సోమమ్మ బుర్రలో ఈఆలోచనలన్నీ గింగురు పెట్టేయి. సోమమ్మ మనస్సు ఒప్పుకోలేదు. చిరకాలంనుండి పెరిగే కుటుంబ గౌరవం చట్టానికి బందీ అవడం ఆమెకిష్టంలేదు.

వీరన్న ఎన్నో చెప్పాడు. సోమమ్మ వినలేదు. మరుచటిరోజు మళ్ళీప్రస్తావన తెచ్చాడు. "పట్టుకున్నోళ్ళేడబ్బు తీసుకుంటే ఏంజేత్తారు" అంటూ మళ్ళీ తన ధోరణి ప్రారంభించాడు. వీరన్నకు ఈ వృత్తి సక్రమంగా సాధించ గలననే ధీమా ఉంది. తనివ్యాపారంలో ఇంతకు ముందు బాగా మసిలేడు. "అదిచేత్తేనే రెండుడబ్బులాడతైచేతులో" అంటూడు. సోమమ్మ పక్కబెబురులోనే సరేనక తప్పలేదు. ఆరోజే వీరన్న బల్లకట్టేడు. తన తోటి సోదరులతో చాటుగా ఫోలలో తాళ్ళుగీస్తున్నాడు. వ్యాపారం సాగిస్తున్నాడు. ప్రాహిబిమనుబంట్రోతులకు ఏనాటి ముడుపు ఆనాడు చెల్లిస్తున్నాడు. నాలుగు డబ్బులు సోమమ్మ చేతిలో పెడుతున్నాడు. పొట్టనిండా అన్నం తింటున్నారు.

వీరన్న సందలడేటప్పటికిమామూలుగ పని ముగించేసు. బాగా అలిసిపోయేడు. నిచ్చెన, తునగాలు, బల్లచిప్ప పొలం పాకకు చేరేసేడు. ఒక్కసారి తన అలసట తీరేట్టు ఒల్లువిరుచుకొని పొలం గట్టుమీద వెల్లకిలా పడుకున్నాడు, ఏదో పెద్ద దరిద్రదేవతతో యుద్ధంచేసి గెలిచేసన్నట్టు, తన బ్రతుకులో తొలి విజయాలను పొందుతూన్నట్టు మిలమిలాడే నక్షత్రాలతో చెప్పకుంటూ, "ఏయ్ ఇలాగరా" అన్న మాటలు దద్దరిల్లేయి, తన సంతోషతరంగాలు అదిరిపోయేయి. చుట్టూ మూగిన బంట్రోతులు పడగలెత్తిన పాముల్లా ఉన్నారు. వెన్నెముక విరిగిపోయింది. అంతా నిశ్చేష్టత ముఖం వివర్ణమయింది. వెలవెలబోతూ వచ్చి వాళ్ళాగ పరుగెత్త బోయేడు. వల్లో చిక్కిన పక్షిలా గిలగిలకొట్టుకున్నాడు. వీరన్నను లారీ ఎక్కించేరు. లారీ దుమ్ము రొప్పుకుంటూ చీకటిని దూసుకపోయింది.

కాస్సేపటిలోనే సోమమ్మ చెవిని డిఫిదీవార్త. గొల్లుమని ఇంటెల్లిపాదీ ఏడ్చేరు చేరేదేముంది. సోమమ్మ అదటు నిజమయింది. గౌరవమైన కుటుంబాన్ని నీచంగా రచ్చకీడ్చేశే అని భర్తమీద పౌరుషం లంఘించింది. మరొకవేపు తన కుటుంబం దరిద్రానికి బలైందని ఆమాయక భర్త పడేభాధలు తెన్నెంతగానో భాధ పెడుతున్నది. ఊళ్లోవాళ్లు ఎందరో చూచివచ్చేరు. తన్ని జెయిలుకు వెళ్ళి చూడమన్నారు. పిల్లలకోసం ఏడుస్తున్నాడని చెప్పేరు. తానా జెయిళ్ళతో క్కింత నీతితక్కువ పని ఏం చేసింది? తన భర్తచేసిన తప్పేంటి? తన కుటుంబం తెచ్చుకున్న అపకీర్తికి కారణమయ్యే దుండగం ఏం చేసింది? తనవృత్తితానుచేసుకోవడంలో తప్పేముంది? ఇంతమంది బలగం ఉండి ఒక్కళ్ళూ ఎందుకడగరూ? "మా అయ్యే ఉంటేనా ?" అని పళ్ళుమూరినట్టూర్చింది. తన భర్త శాసనానికి బలైనా తాను కటిక వాటికకు పోదలుచుకోలేదు. దీని అంతు చూడాలని తనలో పౌరుషం బుసకొట్టింది. కాని రెండేళ్లు భైదు పడిందని ఆ మరుచటి రోజు తెలియగానే, తెలియకుండానే దుఃఖంపొర్లి వచ్చింది. ముసలమ్మను పట్టలేకపోయారు. తల పగులగొట్టుకుంటుంది. సోమమ్మ ఇక బ్రతకడం అనవసరమనుకొంది. తన లాంటి భార్యలు, భర్తలు, తల్లులు, కొడుకులు, ఎందరో దొంగలతో పైపీలవుతూన్నారని విన్నది. చూచింది. తన మనస్సుకు ఏమీ పట్టలేదు. తనకా చిప్పు ఇప్పుడు దహిస్తూంది. ఇందర్ని చట్ట దొంగలుగా మార్చి పైపీలుగా చేసిన మహా గొరలెవరో" అని తన మనస్సు గింగురు పెడుతూన్న గాదకు విధాలన్నీ తన భావనకు అందకుండానే పురుకులెత్తాయి.

భర్త యిల్లు విడిచి నెల కాలేదు. ముసలమ్మ రోగంతో మంచంమీద కొని మూలుగుతూంది. ఊళ్ళో భ్రమ్మాన్నారి మంచు ఇస్తూనేఉన్నాడు. "మీబుణం ఎలా తీర్చుకోను చెప్మాన్నాగారు" అన్నది సోమమ్మ. "మా అయ్యున్నప్పుడు ఎంత తినలేదు; రోజు లిలా మారేయిగాని" అంటూ ఏదో మాత్ర లిచ్చి మిరియాల కషాయంలో అనుపానం చెప్పిపోయాడు. సోమమ్మకు బ్రహ్మన్నార్యులు దేవుడులా కనిపిస్తున్నాడు. తన కుటుంబాని కింకా గౌరవం, ప్రతిష్ఠ నిలబడి ఉన్నయ్యా అని ఎంతో ఫలితోషించింది. ఆ ఆలోచనలతో నీరసంపోయి ఎంతో బలం వచ్చింది.

ప్రొద్దూనే యిల్లు దిద్దుకుంది. ముసలమ్మకు మందులోసం కషాయం తీస్తుంది ఊరంతా బికబికలుపుతూన్నారు. ప్రాహిబిమన్కోళ్ళు ఊళ్ళోపడుతున్నారని వినగానే సోమమ్మ గుండె నీరసించింది. భయంతో క్షణంలో — ఇంకేముంది చేసేది చేయనే చేసేరు, అని ఒక్కసారి కండ్లనిండా నీరు పూరించి చెరగుతో కన్నీరు తుడుచుకుంది. ఈసారి ఎవరు పాపంచేసుకున్నారోకదా! అనినిట్టూర్చి కషాయం తీయడంపూర్తిచేసి గూటిలో మందు తడుతూంది. గుమ్మంలోంచి క్రూరఛాయలు ఇంట్లోకి రాలేయి, తను ఎప్పుడూ తలంచుక బాధపడుతున్న రాక్షసరూపం ఎదురుగా నిలబడింది. ముఖం వికీర్ణమయింది. "నేనేం పాపం చేసేను" అని చెమ్మగిల్లిన కళ్ళల్లో వెతుక్కుంటూంది. ఏమీ గోచరంగాక నిలువునా కూలిపోయింది. పాలుతాగే పిల్లాడు కెవ్వుకున్నాడు. మూడేళ్ళ పిల్లాడు అన్నందర్గర కూచుని ఇంకా మారాం పెడుతున్నాడు. మూలిగే ముసలమ్మ నెత్తిన తాటికాయ బడినట్టయింది. ప్రాహిబిమన్కోళ్ళు సోమమ్మను తీసుకుపోతున్నారంటె ఊరంతాగొల్లుమంది. "సోమమ్మపే" అంటూ. సారా కాస్తుందనే ఆరోపణ ఎవరు నమ్మగలరు. అందరకూ భయం గుండెలు నమిలేస్తున్నా ఈ అన్యాయాన్ని చూచి ఎదుర్కోవాలన్నారు. "అట్లాంటిది కాదండీ అంటే వినే దెవరు ?" "ఆడుకో బోతే అన్యాయం ఎవరి మీదికి విరుచుకు పడుతూందో" అంటూ పిరికి మందు మోతాదులు తాగుతూ చేతులు నులుపుకుంటున్నారు. సోమమ్మ జీవచ్ఛవంలా బంట్రోతోళ్ళకి దాఖలా అయింది. చంటి పాపడితో.

పరువు ప్రతిష్టలు పాతాళానికి తొక్కబడ్డాయి. "పోలీసోళ్ళకచేరీకా" అని గొల్లుమంది. అమాయకంగా ఏదో ఆశించింది. తన గౌరవం నిలబెట్టమని వాళ్ళని దయాయింపు తీసుకు బిడ్డబేలలో ఏం ఫలం? వాళ్ళకు ఆ రోజు ఆ కేసు తేలియంది. వాళ్ళ విరక్తానికో మెట్టు కట్టుకొన్నామని చంతోషించేరు. ఊళ్ళో అంతరుపూళ్లు ఇంట్లో బల్లుల్లా అంటి పెట్టుకొనే ఉన్నారు. ఊరంతా గంగిశెట్టి ఆత్మ తన జాతి నీరసత్వానికి ఘోషిస్తూన్నట్టుగ భయంకరంగా ఉంది. కారణం, గంగిశెట్టి చనిపోయిన తరువాత పెరిగిన జాతి వైరమేమో! లేకపోతే వాళ్ళకు పూర్వమున్న బలం ఎక్కడ మాయమయింది?

సబ్ జయిల్లో సోమమ్మ వారం రోజుల్నుంచి పొందుతూన్నా పోలీసుల సానుభూతి తానే నమ్మలేకపోయింది. ఈ పోలీసోళ్ళకి హృదయం ఎలా వచ్చిందీ? అని తక్కిందేది చంటిపాపడుతో పాటు ఊసల వెనక కుళ్ళుకూన్నానని ఎంత సానుభూతి వాళ్ళకు మేజస్ట్రేటు కాళ్ళు పట్టుకున్నా శిక్ష తప్పలేదు. పౌరుషంగా బతకాలన్న బ్రతుకు కుక్కలాగు అందరి కాళ్ళకు ప్రాకులాడ్డం తన జాతికే అవమానం. తన చేతకాని తనాన్ని తానే నిందించుకుంది చావాలనుకుంది. చావనివ్వకు. బ్రతుకనివ్వరు ప్రతిష్టతో. బజాయింపు కేసులో రంపపు కోతకు గురిచేసారు. జీవచ్ఛవంలా రాత్రంతా ఆలోచిస్తుంది. తన బ్రతుకంతా ఎలా చస్తూ బ్రతికేదీ అని? మూడుగంటలయింది. వెంకటేసు శిలారును లేపుకున్నాడు సెంట్రీ పారా ఎక్కాలని పాపం ఎన్ని మైళ్లు తిరిగొచ్చేడో సమస్త అలుసు జరుపుకొని నిషాచేసి గాఢంగా నిద్రపోయేడు, "సాయంత్రం నాలుగు గంటలకు ఊళ్ళోళ్ళని తిరిగొచ్చిపోరయ్యేగోలేదో, అస్టేగార్డు ఎక్కించేరు చూడుభాయ్" అంటూ విసుక్కుని డ్రెస్సు వేసుకొని నిలబడ్డాడు.

ఇంకా తెల్లవారుతూనే ఉంది! వార్డరు తాళం తీసింది. ఎప్పుడు విడ్డతో సోమమ్మ బరువుగా బయటికి నడిచింది. ఎస్కార్టు పోలీసులిద్దరూ కూడా నడిచేరు. బయట తన ఊళ్ళోవాళ్ళందరూ ఆమెవేపు చూస్తూ నిలబడ్డారు. అందులో ముసలమ్మ పిల్లాణ్ణి ముందుకూపోట్టుకొని వణుకుతూ ఏడుస్తూంది. "అత్తమ్మో" అని విడ్డతో అత్తగారిని కావలింగుకొని భోరుమని ఏడ్చింది. లారీ ఎక్కింది. వెంకటేసు, శికారు కూడా వచ్చి "బాగ్రత్తగా చూడండ్రా భాయి" అని ఎస్కార్టు వాళ్ళతో అన్నారు. [illegible] సోమమ్మ చిన్న చూస్తున్న [illegible] ఉనాన్ని గంభీరంగా చూచి తలదించుకొంది. లారీ మాయమయింది. కొప్పు తూన్న ఆ చుక్కలో.

సింహళ చైనా ప్రభుత్వాల వ్యాపార ఒడంబడిక

అభివృద్ధి నిరోధకులపై ప్రజల ఘనవిజయం

బడుగుదేశాలపట్ల చైనా అవలంబించే సౌభ్రాతృత్వానికినిదర్శనం

గత అక్టోబరులో సింహళ చైనా దేశాలమధ్య జరిగిన వ్యాపార ఒడంబడిక ఫలితంగా, పతనావస్థలోవున్న సింహళ ఆర్థిక విధానం కాలునిలద్రొక్కుకో గలిగింది. సింహళప్రజల ఆందోళనఫలితంగా జరిగిన ఈ ఒడంబడిక వెనుకనున్న గాథను ఈవ్యాసంలో సింహళ కార్మికనాయకుడైన మణ్ముగదాసన్ వివరించారు.

సింహళదేశంలో గత సంవత్సరం మే నెలలో సాధారణ ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత, సింహళ చైనా దేశాలమధ్య ఒక వర్తక ఒడంబడిక జరిగింది. సింహళ ప్రజలకు మాత్రమే గాక ప్రపంచప్రజలందరికీ ఇది ఎంతో ఆశాజనకమైన విషయం. సామ్రాజ్యవాదులు సోషలిస్టు ప్రపంచంతో వర్తకం చేయరాదని విధించిన నిషేధాల ఫలితంగా ఆర్థికంగా చితికిపోతున్న దేశాల ప్రజలకు, ఇది ప్రత్యేకంగా హర్షదాయకం.

చైనా ప్రభుత్వంతో, ప్రభుత్వ ఫాయాలో వ్యాపార ఒడంబడిక చేసుకున్న మొట్టమొదటి ఆసియా దేశం సింహళం మాత్రమే. ఈ ఒడంబడిక జరగకుండా, అమెరికన్ సామ్రాజ్యవాదులు తీవ్రంగా ప్రతిఘటించారు. ఎన్నో ఆటంకాలు పెట్టారు. వాటినన్నిటినీ అధిగమించి, సింహళ ప్రభుత్వం ఈ ఒడంబడిక చేసుకున్నది. కనుకనే ఈ ఒడంబడిక వెనుకనున్న చరిత్రను పూర్తిగా తెలుసుకోవటం అవసరం.

సింహళ సహజ సంపద

సింహళ దేశంలో, తేయాకు, రబ్బరు ప్రధాన పరిశ్రమలు. సింహళ సహజ సంపదలో భాగాలు, జాతీయదాయంలో ఎక్కువభాగం వీటిద్వారా వస్తుంది. ఇంతవరకూ, సింహళ ప్రభుత్వం తన తేయాకు, రబ్బరులలో ఎక్కువ భాగం ఆంగ్లో - అమెరికన్ దేశాలకు అమ్ముతూ వచ్చింది. గత రెండేండ్లుగా అమెరికా దాదాపు గుత్తదిగుమతిదారుగాఉంది. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని సింహళ రబ్బరు ధరల కనీస స్థాయికి, అమెరికా దింపివేసింది. తత్ఫలితంగా సింహళ రబ్బరు పరిశ్రమ క్షీణ దశకు వచ్చింది.

సోవియటు యూనియన్ చైనాలతో వ్యాపారం చేయరాదని అమెరికా ఆంక్ష విధించింది. ఈ ఆంక్ష వున్నప్పటికీ, చైనా, సింహళ రబ్బరును బహిరంగ మార్కెటు కొంటూనే ఉన్నది.

ఈ విధంగా బజారులో ఉండే హెచ్చు ధరకు చైనా సింహళ రబ్బరు కొనటం వల్లనే ఇంతవరకూ సింహళ రబ్బరు పరిశ్రమ కొన ఊపిరితో నిలవగలిగింది.

అమెరికా అనుసరించిన ఈ విధానం ఫలితంగా 1952 సెప్టెంబరులో దారుణ పరిస్థితి ఏర్పడింది. రబ్బరు కార్మికుల వేతనాలను నూటికి 32 వంతులు తగ్గించబోతున్నామని, రబ్బరు ఎస్టేట్ల యజమానులు, ప్రభుత్వానికి నోటీసు ఇచ్చారు.

ఆహారపు కొరత

ఇదే సమయంలో సింహళ దేశంలో ఆహార పదార్థాలకొరత ఏర్పడ్డది. సింహళ దేశం వ్యవసాయ ప్రధాన దేశమైనప్పటికీ, మూడింట రెండు వంతులు ఆహార పదార్థాల్ని సింహళం ప్రతి ఏటా విదేశాలనుండి దిగుమతి చేసుకుంటున్నది. బర్మా బియ్యం సింహళ దేశపు ప్రధాన ఆహారం. ఈసంవత్సరం అమెరికా వ్యాపారస్తులు ఈ విషయంలో కూడా ఆడ్డుతగిలారు విపరీతమైన ధరలను పెట్టి బర్మా బియ్యాన్ని విస్తారంగా కొనిపేసారు. ఫలితంగా, సింహళ దేశానికి బర్మా సప్లయి లు ఆగిపోయేస్థితి వచ్చింది. సింహళ ఆహారమంత్రి భిక్షాపాత్ర చేత బుచ్చుకొని అమెరికా, బ్రిటన్ దేశాలకు వెళ్ళాడు. కాని ఫలితం శూన్యం. ప్రభుత్వం, బియ్యపు రేషనులో వారానికి అరపౌనును తగ్గించింది.

ప్రజల చొరవ

దీంతో సింహళ ప్రజలలో పెద్ద కలవరం ప్రారంభమైంది. తాము ప్రత్యేక్షంగా దోక్యం కల్పించుకో వలసిన పరిస్థితి ఏర్పడ్డదని వారు గ్రహించారు.

చైనా రప్పాలతో సింహళం వ్యాపార సంబంధాలను పెంపుచేసుకోవలెనని, సింహళంలోని అభ్యుదయ శక్తులు, కార్మికవర్గమూ ఎంతోకాలంగా ఆందోళన చేస్తూ వచ్చాయి

ఎన్. షణ్ముగదాసన్
సింహళ కార్మికసంఘ ఉపాధ్యక్షుడు

సింహళ కార్మిక ఫెడరేషన్ అధ్యక్షుడు పార్లమెంటుసభ్యుడు విన పీటర్ కుసుమన్ ప్రభుత్వం వెంటనే చైనాతో వర్తక సంబంధాలు స్థాపించుకోవలెనని కోరాడు. ఇందుకు సమాధానమిస్తూ, ప్రధాన మంత్రి శ్రీ డడ్లీ సేనానాయకే తాము ఆ విషయం ఆలోచిస్తున్నామని తెలియజేశాడు. బియ్యపురేషను కొరతను తొలగించవలెనని, చైనాతో వ్యాపార సంబంధాలు ఏర్పరచుకోవలెనని, దేశమంతటా బహిరంగ సభలు జరిగాయి.

వ్యాపార ప్రతినిధివర్గం

సెప్టెంబరు రెండవ వారంలో వ్యాపార మంత్రి అయిన ఆర్. జి. సేనానాయకే నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం పెకింగు వెళ్ళింది. అడిగినదే తడవుగా చైనా ప్రభుత్వం డిసెంబరు ఆఖరులోగా, 80 వేల టన్నుల బియ్యాన్ని సింహళ దేశానికి పంపటానికి అంగీకరించింది. ఇందుకు ప్రతిఫలంగా, అదే ఖరీదు గల రబ్బరును చైనాకు ఎగుమతి చేయటానికి సింహళం అంగీకరించింది. ఈ స్వల్పకాల ఒడంబడికను ఉభయ ప్రభుత్వాలు వెంటనే ఆమోదించినవి.

ఇంతేగాదు, ఒక దీర్ఘకాల ఒడంబడికకు కూడా చర్చలు జరిగాయి. సంవత్సరానికి 2 లక్షల టన్నుల బియ్యాన్ని సింహళానికి చైనా ఎగుమతి చేస్తుంది. సింహళం, చైనాకు, 50 వేల టన్నుల రబ్బరును పంపుతుంది. ఈ ఒడంబడిక 5 ఏండ్లవరకు కొనసాగాలి. ఇవి దీర్ఘకాల ఒడంబడికలోని విషయాలు. తేయాకు, కొబ్బరికాయలను తదితర కొబ్బరి తాలూకు వస్తువులను కూడా చైనా సింహళంనుండి దిగుమతి చేసుకోడానికి అంగీకరించింది.

అభివృద్ధి నిరోధకుల కుట్రలు

ఈ దీర్ఘకాల ఒడంబడికను ధ్రువపరచే సందర్భంలో సింహళంలోని అభివృద్ధి నిరోధకులకు ప్రజాసామాన్యానికి మధ్య పెద్ద రాజకీయ పోరాటాలు జరిగినవి. సింహళంలోని అమెరికన్ రాయబార కార్యాలయం ఆర్థికమంత్రి బయటవర్గనే నాయకత్వాన, మంత్రివర్గంలోని అమెరికన్ అనుకూలురూ ఈ ఒడంబడికను భగ్నంచేయటానికి తీవ్ర ప్రయత్నాలు చేశారు. 'రిహార్సల్' పెట్టబడిదారులు చేతులలోఉన్న వార్తా పత్రికలు ఈ కుట్రను ప్రోత్సహించాయి. ఇటు సూత్రధారి ప్రణాళికననుసరించి సింహళానికి చేయవలసిన సహాయాన్ని తాను అందిస్తున్నానని అమెరికా ప్రకటించింది. బ్రహ్మాస్త్రాన్ని సింహళ ప్రభుత్వముపై ఒత్తిడి తేవాలని కూడ అమెరికా యత్నించింది.

కాని సింహళ ప్రజలు మేల్కొన్నారు. ఈ ఒడంబడికను అంగీకరించకపోవటానికి ప్రజలు ప్రయత్నించారు. ఆందోళన ప్రారంభించారు. ఎన్నో మునిసిపల్ కౌన్సిళ్ళు, నగర కౌన్సిళ్ళు, గ్రామ, కౌన్సిళ్ళు, ఈ ఒడంబడికకు అనుకూలంగా తీర్మానాలు చేశాయి. ఈ సంస్థలు తమ జన్మలో ఒక్క అభ్యుదయ కార్యక్రమాన్ని గూడా అంతవరకు కొనసాగించలేదని గుర్తించినప్పుడు పై చర్య ప్రాముఖ్యతను మనం బాగా తెలుసుకోగలము. ఇంతేగాదు, సింహళ జిల్లా భూముల ఉత్పత్తిదారుల సంస్థ సింహళ భారతీయ వ్యాపారసంస్థలు ఈ ఒడంబడికను మనస్ఫూర్తిగా బలపరిచాయి. విదేశ రబ్బరు యజమానులు మాత్రమే ఒడంబడికను నిరసించారు: ఇది ప్రత్యేకంగా గమనించవలసిన విషయం.

చైనా ఉదార వైఖరి

చైనా తాను మొదట వాగ్దానం చేసినట్లు, 2 లక్షల టన్నుల బియ్యాన్ని గాక 3 లక్షల టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేయటానికి అంగీకరించింది. అంత వరకు బియ్యం ధర విషయంలో కూడా చైనా ఎంతో ఉదారంగా ప్రవర్తించింది. ఏ మాత్రం లాభం లేకుండా అసలు ఉత్పత్తిఖర్చుకే బియ్యాన్ని అమ్మటానికిసిద్ధపడ్డది. అంతేకాదు వివరాలను చర్చించటానికి మరొక ప్రతినిధివర్గాన్ని పెకింగుకు పంపవలసిందిగా చైనా ప్రభుత్వం ఆహ్వానించింది. ఒకవైపున చైనా ఉదారవైఖరి, రెండవ వైపున సింహళ ప్రజల వత్తిడి ఫలితంగా, సింహళ ప్రభుత్వం దిగివచ్చింది. వివరాలను చర్చించటానికి మరొక ప్రతినిధివర్గాన్ని పెకింగుకు పంపవలెనని, నిశ్చయించింది.

ఈ ఒడంబడికను భగ్నంచేయటానికి అభివృద్ధినిరోధకులు ఇంకా కుట్రలు చేస్తూనే ఉన్నారు. కనుక ప్రజలు అప్రమత్తులుగా ఉండటం ఎంతో అవసరం. చైనాతో ఒడంబడిక సింహళానికి ఎన్నో విధాల లాభం. తనకు చౌకగా కావలసినన్ని బియ్యం లభిస్తున్నవి. తన రబ్బరుకు సరియైన ధర లభిస్తున్నది. అంతేకాదు ఈ ఒడంబడిక 5 ఏండ్లవరకు అమలులో ఉంటుంది. కనుక సింహళ ఆర్థిక పరిస్థితి కుదటపడటానికి దీర్ఘకాల ఒడంబడిక ఎంతో ఉపయోగపడుతుంది.

అంతేకాదు ఈ ఒడంబడికవల్ల కలిగే రాజకీయ ఫలితాలు అపారం. సింహళంలోని అమెరికన్ ఏజెంట్లందరూ ఈఘటనలతో స్పష్టంగా ప్రజా వ్యతిరేకులుగా బైటపడ్డారు. చైనాకు వ్యతిరేకంగా, అమెరికన్ రాయబార కార్యాలయం ఇంత వరకూ ప్రచారం చేస్తూ వచ్చిన కట్టు కథలన్నీ ఒక్కదెబ్బతో కూలిపోయినవి. అమెరికనులన్న స్వయంగా ప్రజలు తెలుసుకోగలుగుతున్నారు. సింహళ చైనా ప్రజల మధ్య అశేష్య స్నేహ సంబంధాలకు ప్రాతిపదిక ఏర్పడ్డది. అంతేకాదు. దూరప్రాచ్యంలో శాంతికి గల అవకాశాలు వృద్ధి అ